

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 10 ఆగస్టు 2024 పేజీలు : 4

# ఆగస్టు 15న లక్షన్నర ఎకరాలకు సాగు నీరు..

ఖమ్మం/వైరా (అక్షరంన్యూస్)

సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పేరిట ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 75 కోట్లతో పూర్తి చేసిన రాజీవ్ లింకు కెనాల్ ద్వారా ఈనెల 15 నుంచి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మూడు నెలల్లోనే లింకు కెనాల్ ను పూర్తి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 15న వైరాకు విచ్చేస్తున్నారని వెల్లడించారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ని వైరా వేదికగా ఈ నెల 15న అమలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా వైరాలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు హాజరవుతున్న ఈ సభకు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



- మూడు నెలల్లోనే రూ.75 కోట్లతో రాజీవ్ లింకు కెనాల్ పూర్తి
- ఆగస్టు 15న ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వైరా పట్టణంలో భారీ బహిరంగ సభ, రైతులు ప్రజలు తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు
- వైరాలో రూ. 100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో..

### రూ. 100 కోట్ల అభివృద్ధి పనులకు భట్టి శంకుస్థాపన..

వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సుమారు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

అమృత్ 2.0 పథకంలో భాగంగా 26.87 కోట్ల రూపాయలతో మంచినీటి సరఫరా పథకానికి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా శంకుస్థాపన చేసిన అనంతరం మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.



## ఇల్లు, పరిసరాలు, వీధుల

# పరిశుభ్రతను పాటించాలి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** ఇల్లు, పరిసరాలు, వీధుల పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎఫ్సిఐ రోడ్, సారధినగర్ లలో పర్యటించి, పరిశుభ్రత, డ్రై డే లపై ప్రజల్లో అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బంది చేస్తున్న సానిటేషన్, తడి, పొడి చెత్త సేకరణ పనులను తనిఖీ చేశారు. స్థానికంగా తిరుగుతూ, ప్రజలతో మాట్లాడి వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరం నుంచి తడి, పొడి చెత్త సేకరించే ట్రాక్టర్లు, ఆటోలు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్తని వేరువేరుగా ఇవ్వటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. త్రాగునీటి సరఫరా క్రమంగా వస్తుందా, శానిటేషన్ సిబ్బంది రోజూ చెత్త సేకరణ చేస్తున్నారా, ఆంగన్వాడీ కేంద్రం మంచిగా నడుస్తుందా, ఆశా సిబ్బంది వైద్య సమస్యలు ఉంటే పట్టించుకుంటున్నారా అని స్థానికులను కలెక్టర్ ఆరా తీసారు. పరిసరాలు పరిశుభ్రతతో మెలిగితే వ్యాధుల బారి నుండి రక్షించుకోగల్గుతామనిఅన్నారు. వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోకపోతే విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానాల్లో సరిపడా అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సదుపాయాలు, వైద్యులు ఉన్నట్లు, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచుకోవాలన్నారు. రోడ్ల పై నీరు నిల్వ ఉండడం, డ్రైనేజీ మూసుకుపోవడం, పిచ్చి మొక్కలతో



మిగతా2 లో..

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కొత్తగా పోడు వ్యవసాయం ఎవరు చేపట్టరాదు
- అటవీ శాఖ అధికారులు గిరిజన రైతులతో స్నేహభావంగా ఉండాలి
- క్రీడాకారులతో కలసి టెన్నిస్ ఆడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాల్వంచ పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ / అక్షరం న్యూస్:** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లాలో పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ముందుగా లక్ష్మీ దేవి పల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సుమారు కోటి 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుకుంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు.

2లో..

# ఆగస్టు 15న లక్షన్నర ఎకరాలకు సాగు నీరు..

(మొదటి పేజీ తరువాయి)

పబ్లిక్ హెల్త్ డీఈ నవీన్ మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన డిజైన్ మ్యాప్ ను డిప్యూటీ సీఎం కు చూపించి వివరించారు. ఆ తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ శిథిలమైన భవనాలను పరిశీలించారు. 200 మంది వరకు విద్యార్థులు ఉన్న ఈ కళాశాలలో ల్యాబ్స్, సరిపోను క్లాస్ రూమ్స్ లేకపోవడంతో పాటు శిథిలమైన తరగతి గదుల్లో విద్యా బోధనకు ఇబ్బందిగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ నవీన జ్యోతిడిప్యూటీ సీఎంకు నివేదించారు. కళాశాలలో నూతన తరగతి గదులు, ల్యాబ్స్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని డిఐఈఓ రవిబాబు ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. 33 కోట్ల రూపాయలతో వైరా రివర్ కెనాల్ ఆధునికరణ తో పాటు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైరా పట్టణంలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం వెళ్లారు. శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకువెళ్లి స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ



సందర్భంగా భట్టి విక్రమార్క తన మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు ఆ తర్వాత శివాలయం సమీపంలో 65 లక్షల రూపాయలతో స్నానాల ఘాట్, 4 కోట్ల 20 లక్షల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం, 7 కోట్ల 70 లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం, 3.20 కోట్ల రూపాయలతో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రహరీ గోడ, కళ్యాణ వేదిక, అభిషేక మండపం, ఐదు గదుల సత్రం, జి ప్లస్ వన్ డార్మెటరీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను పరిశీలించిన అనంతరం అధికారులకు దశ దిశా నిర్దేశం చేశారు. నాగపూర్



అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే వెహికల్ అండర్పాస్ నిర్మాణాల గురించి నేషనల్ హైవే అధికారులతో సమీక్షించారు. రైతులకు ఆర్థికవేయ ప్రాయసం కలిగే విధంగా గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణం ఉండకూడదని రైతులకు ప్రయోజకారిగా ఉండే విధంగా నిర్మాణం చేయాలన్నారు. ఎంత మేరకు వీలైతే అన్నిచోట్ల రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి రోడ్డు మార్గాన వైరాకు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు నాయుడు సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ మున్సిపల్ చైర్మన్ జైపాల్ తదితరులు స్వాగతం పలికారు.

## సమస్యలను పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రికి వినతి అందించిన వైస్ చైర్మన్ సీతారాములు



**ఖమ్మం/ వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వైరాకి వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 33ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, వైరాలో 12వ వార్డులో మెయిన్ రోడ్ లో డ్రైనేజీ కట్టాలని వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గించాలని అన్నారు. స్పందించిన ఉపముఖ్య మంత్రి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు ఉన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

### వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన మంత్రి

అటవీశాఖ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా లక్ష్మీదేవి పల్లి మండలం చాటకొండ బీట్ లో స్వచ్ఛతనం పచ్చదనం ముగింపు లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలను అందరూ సాధించాలని తెలిపారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరు చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీ శాఖ అధికారులు జామాయిల్ పెంపకం తదితర పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తామని తెలిపారు.

### శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి

పాల్వంచ మండలంలో సుమారు 50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియా లో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడాకారులతో మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా



కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలోమొక్కను నాటారు.

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి

జిల్లా ఐడిఓసి కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ వారు 6,00,000 రూపాయల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి వివిద ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్దం చేయడం జరిగింది అని అన్నారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పడం మిని



ఇండస్ట్రీయల్ పార్క్, వడ్డీ లేని రుణాలు, లోన్స్, మరియు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయుట ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్క చెల్లెమ్మలందరు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.కొత్తగూడెం లో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్డిఓ విద్యా చందన, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి,జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘ సభ్యులు, క్రీడాకారులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు, పరిసరాలు, వీధుల పరిశుభ్రతను పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

దోమలు వృద్ధి చెందుతాయని, వీటిపట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటే, దోమలను నియంత్రించవచ్చని ఆయన తెలిపారు. మన ఇంటి పరిసరాలలో నీరు, మురుగు నిలువ ఉండకుండా చూసుకోవాలని, కాలువల్లో చెత్తాచెదారం వేయవద్దని ఆయన సూచించారు. నగరాన్ని అందంగా ఉంచుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే మున్సిపల్ సిబ్బంది కూడా సరైన ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని కలెక్టర్ అన్నారు. సానిటేషన్ సిబ్బంది అందిస్తున్న సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా కొనియాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న దుకాణాలు, వృతి వ్యాపారాలు చేస్తున్న వారితో ముచ్చటించి వారి లాభ, నష్టాల గురించి ఆరా తీసారు. కిరాణాషాపు నడుపుతున్న మహిళాతో మాట్లాడి, మీరు గ్రూప్ సమాఖ్యలో ఉంటే ప్రభుత్వం ఆర్థికాభివృద్ధి తోడ్పాటు నిస్తుందని తెలిపి, మహిళా శక్తి పథకం గురించి ఆయన వివరించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు తదితరులు ఉన్నారు.

## వన మహోత్సవ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-147 హెక్టార్లలో సింగరేణి ఆర్జి 3 ద్వారా మొక్కలు పెంపకం**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:** వన మహోత్సవం క్రింద నాటే మొక్కల సంరక్షణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు కలిసి సుమారు 2350 మొక్కలను నాటారు. విశిష్ట అతిథిగా పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అధ్యక్షత వహించారు.ఆర్జి 3 బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు , బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపొందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్జీ 3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం రత్నాపూర్ గ్రామంలోని ఓపెన్ కాస్టింగ్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శివయ్య, ఎ.పి.ఎ. జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ఉపాధ్యక్షులు టి.నాగేశ్వర రావు, ఎస్ వో టూ జీఎం జి.రఘుపతి,ఫారెస్ట్రీ డి.జి.ఎం. బి.కర్ణ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యోగులు, జేఎన్టీయూహెచ్ కళాశాల విద్యార్థులు, పెద్దపల్లి జిల్లా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయం ప్రారంభం



**జ్యోతి నగర్ ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని పట్టణంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు , రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్రంలో అతిముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతం రామగుండం నియోజకవర్గమని, ఉత్తర తెలంగాణ కు రామగుండం గుండెకాయ వంటిదని, అందుకే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని పట్టణంలో ప్రారంభించడం జరిగిందని, రాబోవు కాలంలో ఎన్సీపీ పార్టీని గ్రామగ్రామాన, వాడ వాడకు విస్తరిస్తామని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని " అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర లకు, సంకె రాజేష్, కవ్వంపల్లి స్వామిలకు పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, సయ్యద్ ముజాహిద్, గొల్లపల్లి రాజు, కోట శ్రీనివాస్, పొన్నం రజిత, మేకల రాజేశ్వరి, అర్కుటి పద్మ, నూనె కనకలక్ష్మి, గుంటి జయలతో పాటు మహిళలు, ఎన్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఊపిరి ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేస్తా..

**- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**

**- ఘనంగా తబితాశ్రమ చిన్నారుల మధ్య నగేష్ జన్మదిన వేడుకలు**



**జ్యోతి నగర్, ఆగస్టు 9: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఊపిరి ఉన్నంత వరకు పేద ప్రజలకు సేవ చేస్తానని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు నగేష్ 42 వ జన్మదిన దినాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా రామగుండం పట్టణంలోని తబిత ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. అనంతరం వారు నగేష్-ప్రమీల దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగేష్ బర్త్డే సందర్భంగా చిన్నారుల అవసరాలను గుర్తించి తమ వంతు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం దుర్గం నగేష్ గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. కుల మత వర్గ బేధం లేకుండా, పేద కుటుంబాలకు, అనాధలకు ఆపదలో ఉన్న వారికి వృద్ధులకు ఆపద ఉందని తెలిస్తే చాలు వెనకముందు ఆలోచించకుండా సహాయం చేసే ఉన్నతమైన వ్యక్తి అని ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి, వారి సమతా ఫౌండేషన్ కు, వారి సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. దుర్గం నగేష్ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ తబిత ఆశ్రమ నిర్వాహకుల సేవలు అభినందనీయమన్నారు . ఎంతో ఓపికతో చిన్నారులను ప్రేమగా చూసుకుంటున్నారని తెలిపారు .ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అనాధలకు నిరుపేదలకు, వికలాంగులకు వృద్ధులకు సహాయం అందించాలన్నారు. తన పుట్టినరోజు వేడుకలు వీరి మధ్యన జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు జరుపుకునే శుభకార్యాలను ఇలాంటి ఆశ్రమాల్లో జరుపుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, చిదురు వసంతరావు, మధుర వేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, పుట్ట సుధాకర్, కుమ్మరి యువరాజ్, గన్న మహేష్, రాకం శ్రీనివాస్, జిమ్మిడి అశోక్, చందనగిరి కుమార్, ఆత్రం హరీష్, బోర్లకుంట శివ, నేతకాని సంఘం నాయకులు సప్పిడి శ్రీనివాసరావు, కామర ప్రకాష్ , కుమ్మరి మల్లేష్, తబితాశ్రమ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం మూడో డివిజన్ జంగాలపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సమతా ఫౌండేషన్ సభ్యుడు సమ్మయ్య అధ్యక్షతన తుర్క హన్మంతు, సతీష్, శ్రీనివాస్, రెడ్డి,గుంజి సమ్మయ్య లు కేక్ కట్ చేసి దుర్గం నగేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.

రామగుండం నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేపించి, కాలువతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

శ్రీరాంపూర్ సమతా ఫౌండేషన్ సభ్యుడు దుర్గం వెంకటస్వామి,మమత, స్వప్న , ఐశ్వర్య ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మొక్కలు పంపిణీ చేశారు,

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:** రామగిరి మండల పన్నూర్ షాపింగ్ కాంప్లెక్స్ లో శుక్రవారం రామయ్య పల్లె యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవునూరి రాజేష్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పన్నూర్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి రఘు, రామగిరి మండలం కాంగ్రెస్ యూత్ నాయకుడు మట్ట రాజకుమార్ పన్నూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏరావేనా అజయ్, సిద్ధం బన్నీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంపల్లి నాగరాజు,కొల్లూరు లక్ష్మణ్ రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీధర్ వీణ తదితరులు పాల్గొన్నారు..

## ఎన్టిపిసి సి ఎస్ ఆర్ సహకారంతో విద్యుత్ లైట్లు అమర్చిన మున్సిపల్ సిబ్బంది



**జ్యోతి నగర్ ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ భీమిని పట్నం, ఇందిరమ్మ కాలని,పీకే రామయ్యా కాలనిలో ప్రధాన కూడళ్లలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్టీపీసీ వారి సహకారంతో విద్యుత్ లైట్లు అమర్చడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.రెండోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ పీకే రామయ్య కాలనీ భీమనిపట్నం లో పిచ్చి చెట్లు పెరిగి విషపురుగులు పాములు తేళ్లు ఇంట్లోకి వస్తున్నాయని రాత్రి సమయంలో విద్యుత్ లైటు వెల్తురు లేక బయటకు వెళ్లాలంటే ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని వెళ్లే పరిస్థితి ఉందని వార్డు ప్రజలు పడుతున్న సమస్యలు ఎమ్మెల్యే కి తెలుపగానే వెంటనే స్పందించి ఎన్టిపిసి సిఎస్ఆర్ వారికి ఆదేశాలు ఇవ్వగా ఎన్టీపీసీ, రామగుండం మున్సిపల్ సిబ్బంది శుక్రవారం రోజున విద్యుత్ లైట్లు పెట్టడం జరిగిందని మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈసందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష కి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కి, మునిసిపల్ ఎలక్ట్రికల్ సిబ్బంది కి ,రెండోవ డివిజన్ ప్రజల తరుపున డివిజన్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లూరి నాగభూషణం, గోలివాడ మల్లేష్, పెనుగొండ తిరుపతి, వెంకట్,అభి తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలు అమృతంతో సమానం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగస్టు 9, అక్షరం న్యూస్:** తల్లిపాలు అమృతంతో సమానమని అంగన్ వాడీ టీచర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కాట్నపల్లి అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాలు పట్టించడంతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,తల్లులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కనక లక్ష్మి, స్వప్న, ఏ.ఎన్.ఎం కవిత, ఆయాలు, ఆశా వర్కర్లు, తల్లులు చిన్నారులు కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.